క్లుప్తంగా

నేడు జేఎన్‌టీయూ క్రికెట్ ఫైనల్ పోటీలు



సెమీ ఫైనల్ జట్లకు ఆల్‌ది బెస్ట్ చెబుతున్న సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్

దెందులూరు : వేగవరం హేలాపురి ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న జేఎన్‌టీయూ సౌత్ జోన్ సెమీ ఫైనల్ క్రికెట్ సంగ్రామంలో శనివారం జరిగిన పోటీల్లో సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్‌కు చేరింది. ఆదివారం జరిగే ఫైనల్ పోటీలో సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల తలపడుతున్నాయి. తొలుత గోపన్నపాలెం గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ, ఏఓ టీఎస్ కరుణానిధి, రెండు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆల్ ది బెస్ట్ చెప్పారు.

యర్రా నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం



యర్రా చిత్రపటం వద్ద ఎమ్మెల్యేలు వాసుబాబు, గ్రంధి శ్రీనివాస్

గణపవరం: మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు యర్రా నారాయణస్వామి మరణం రాష్ట్రానికి, జిల్లాకు తీరని లోటని ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. శనివారం ఉప్పులూరులోని ఆయన స్వగృహం వద్ద యర్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ రాజకీయాలలో నీతి నిజాయితీలే ఆభరణాలుగా ఎన్నో పదవులు నిర్వహించి, మచ్చలేని నాయకునిగా మిగిలారని అన్నారు. ఆయన కుమారులు నవీన్ సోదరులను పరామర్శించి, సానుభూతి తెలియచేశారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తదితరులు యర్రాకు ఘనంగా నివాళులర్పించారు.

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలి



పిప్పరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంగరాజు

గణపవరం : భారత రాజ్యాంగ రూపకర్త డా. బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ ఏడాది భారత దేశ కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు కోరారు. శనివారం గణపవరం మండలం పిప్పరలో జరిగిన మండల మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా అమెరికా ప్రభుత్వం విద్యాదినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను మాలమహానాడు ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఘనంగా జరపాలని సమావేశంలో నిర్ణయించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లాడి దాసు, రవి, నీతిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు సాంకేతిక విద్య



శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న బైర్రాజు ఫౌండేషన్ సభ్యులు

గణపవరం : మారుతున్న కాలాన్ని బట్టి గ్రామీణ ప్రాంతాలలోని యువతీ యువకులు కంప్యూటర్ పరిజ్ఞానం పొందాలని పలువురు అన్నారు. గణపవరం మండలం కాశిపాడులో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు వివిధ కంప్యూటర్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న 70 మంది యువతీ యువకులకు బైర్రాజు ఫౌండేషన్ గ్రామ వికాస సమితి కన్వీనర్ జంపన సూర్యనారాయణరాజు, సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ గాదిరాజు బాలు, మాజీ ఎంపీటీసీ పెన్మెత్స అజయ్ కుమార్‌రాజు, మాజీ సర్పంచ్ చిన్నం సిల్వస్టర్‌రాజు, తెర్లి కృష్ణారావు తదితరులు సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో వీఆర్‌వో కేశవమూర్తి, ఆరోగ్యసహాయకుడు నామాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- గ్రామాల్లో ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్



కొత్త అంబర్‌పేటలో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు : గత అవినీతి ప్రభుత్వానికి, ప్రస్తుత సంక్షేమ ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించడమే జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని అంబర్‌పేట పంచాయతీ పరిధిలోని కొత్త అంబర్‌పేట ఏరియాలో శనివారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే వాసుబాబు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారుల సమ్మతితో వారి ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. ప్రజా అభిప్రాయాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో ప్రతి పథకంపై జన్మభూమి కమిటీలు పెత్తనం చేసి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతూ సొమ్ములు దోచుకునేవారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అవినీతికి చెక్ పెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి కుల, మత, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు సొమ్మును నేరుగా వారి ఖాతాల్లోకి జమచేస్తు అక్కచెల్లెమ్మలకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్ జగన్‌కు అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అంబర్‌పేట సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ ఛైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, కురెళ్లగూడెం, కోడూరుపాడు సర్పంచులు గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, మానుకొండ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు ఆజామ్, దాసరి విజయభాను, పాల్నాటి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, గ్రామ పార్టీల అధ్యక్షులు పిచ్చెట్టి నాగు, రామిశెట్టి శ్రీను, కుచ్చెర బాబూరావు, కర్రి శ్రీను, మండల సచివాలయ కన్వీనర్లు మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

నిడమర్రు : మండలంలో ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. శనివారం కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన సచివాలయ కన్వీనర్లుకు, గృహసారథులకు ఘనస్వాగతాలు లభించాయి. ఈ సందర్భంగా సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, జెడ్పీటీసీ కోడే కాశి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు సేకరించారు. కులమతాలకు అతీతంగా జరుగుతున్న లబ్ధిదారుల ఎంపికపై క్రొవ్విడి గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ధనుకొండ బుజ్జి, షకీల్, కన్నబాబు, కోడూరి రాంబాబు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, కన్వీనర్లు వేగేశ్న వెంకట సుబ్బరాజు, పుప్పాల సుబ్బారావు, కచ్చాల శ్రీను, ఆవాల కృష్ణకుమారి రాంబాబు, విప్పర్తి మధు, దాసరి సురేష్, బద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, పకీరు, విజయ్ తదితరులున్నారు.

గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు

దెందులూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో రెండవరోజు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. దెందులూరు, పెరుగ్గూడెం, గోపన్నపాలెం, సానిగూడెం, దోసపాడు, కొవ్వలి, పోతునూరు, కేదవరం గ్రామాల్లో గృహసారధులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు కిట్లను అందచేశారు. ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో అమలు చేసిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు సేకరించారు. అనంతరం లబ్ధిదారుల అనుమతితో వారి ఇళ్ల తలుపులపై స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సచివాలయాల మండల కన్వీనర్ కట్టా ఏసుబాబు, గ్రామాల పార్టీ అధ్యక్షులు పోకల రాంబాబు, కాటి సుధాకర్, వీరంకి సత్యనారాయణ, యలమర్తి సత్తిబాబు, ఫ్రాన్సిస్, గ్రామ సర్పంచులు యలమర్తి రేవతి రామకృష్ణ, శనిపల్లి రామకృష్ణ (విష్ణు), ఇంటేటి మధులత, బోదుల స్వరూప్, కోటే నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు పెద్దిశెట్టి రోహిణి, సున్నా నరేష్, యలమర్తి బాపూజీ, ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, గొరిపర్తి వరలక్ష్మి, గృహసారధులు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: నారాయణపురంలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేసిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు ప్రభుత్వ అములు చేసిన పథకాలు, ఎమ్మెల్యే గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పెదపాడు : నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని నియోజకవర్గ పరిశీలకుడు గుబ్బల తమ్మయ్య తెలిపారు. శనివారం పెదపాడు మండలంలోని రాజుపేట గ్రామంలో ఆయన పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్, సర్పంచ్ తొందురు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సత్యవోలులో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. సకల కొత్తపల్లి సర్పంచ్ చేపేని రంగరావు, గృహ సారధులు పాల్గొన్నారు. అప్పనవీడులో పార్టీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.



క్రొవ్విడిలో పాల్గొన్న మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు



కొవ్వలిలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



నారాయణపురంలో కరపత్రాలు అందిస్తున్న దృశ్యం



సత్యవోలులో పాల్గొన్న ఘంటా ప్రసాదరావు, జెడ్పీటీసీ పద్మశ్రీ

ఉలిక్కిపడిన నాచుగుంట



తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ నాగేశ్వరరావు

ఉంగుటూరు : క్షతగాత్రుల ఆర్తనాదాలతో శనివారం మధ్యాహ్నం నాచుగుంట ఉలిక్కిపడింది. జాతీయరహదారిపై నాచుగుంట వద్ద డివైడరులో మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకరును ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్ డ్రైవర్, కండక్టర్‌తో సహ మొత్తం 17 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెం ఆస్పత్రికి తరలించారు. బస్ బ్రేక్ ఫెయిల్ అవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.



ఘటనా స్థలంలో ఆందోళనలో ప్రయాణికులు



తలపై గాయంతో వరలక్ష్మి



చెట్టునీడన సేదతీరుతున్న గాయపడ్డవారు, మిగిలిన ప్రయాణికులు



గాయాలతో బస్ కండక్టరు



చికిత్స పొందుతున్న పద్మావతి

వెంపరాల సేవలు అభినందనీయం



వెంపరాల నారాయణమూర్తిని సత్కరిస్తున్న మాలతీరాణి, అడపా శోభారాణి

ఉంగుటూరు : వెంపరాల నారాయణమూర్తి అందించిన సేవలు అభినందనీయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి అన్నారు. శనివారం పార్టీ సామాజిక వారోత్సవాలలో భాగంగా సమాజ సేవకులు వెంపరాల నారాయణమూర్తి దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణమూర్తి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారని, ప్రస్తుతం వృద్ధుల సంక్షేమ సంఘం అఖిల భారత అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారని అన్నారు. లయన్స్ అధ్యక్షులుగా, ద్వారకాతిరుమల ట్రస్టులో అనేక సేవలు నిర్వహించారని ప్రశంసించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అడపా శోభారాణి పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. టి.వీర్రాజు అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై బుట్టాయగూడెం వైపు నుంచి జంగారెడ్డిగూడెం వస్తుండగా ట్రాక్టర్ ఢీకొంది. ఈ ఘటనలో వీర్రాజుకు కాలికి తీవ్ర గాయమైంది. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద చికిత్స చేశారు.

గడపగడపకు సంక్షేమ లబ్ధి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : ప్రతి గడపకూ సంక్షేమం అందించడమే కాక అవి లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని ప్రజాప్రతినిధులు, అధికారులు నేరుగా వెళ్లి అడిగి తెలుసుకోవడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం పెదవేగి మండలం చక్రాయిగూడెంలో 122వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, చేస్తున్న అభివృద్ధి గురించి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వివరించారు. ఇంకా పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే వారి వివరాలు సేకరించాలని వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ సింహాద్రి బేబీ, నాయకులు పాకలపాటి ఫిలిప్, గుత్తా ప్రసాద్, ఈడ ప్రసాద్, సప్పా మోహన్ మురళి, ఈడ సూర్యారావు, రాజబోయిన వెంకట దుర్గారావు, బోట్ల రామారావు, వీరంకి ప్రసాద్, వీరమల్లు చిన్న శ్రీనివాసరావు, సిరిబత్తిన శ్రీనివాసరావు, నెక్కలపూడి సుబ్బారావు, మనుబోలు ఈశ్వరరాజు, దొంగల పున్నయ్య, తడిగడప నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

జగన్నాదపురం గ్రామంలో శుక్రవారం రాత్రి ఆటో బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన బాధితులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శనివారం పరామర్శించారు. గాయపడిన ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సహాయం ఎవరికి అవసరమున్నా వెంటనే నేరుగా తనకు ఫోన్ చేయాలని, ఎవ్వరూ అధైర్య పడవద్దని బాధితులకు భరోసా కల్పించారు. సర్పంచ్ మాత్రపు కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వహణపై సమావేశం

పెదపాడు : అప్పనవీడులోని అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా మే 9 నుంచి 14 వరకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై శనివారం అభిప్రాయ సేకరణ నిమిత్తం సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషిచేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ నెర్సు నాగభూషణం, పెదపాడు మండల కన్వీనర్ అప్పన కనక దుర్గాప్రసాద్, దేవాలయ మాజీ ఛైర్మన్ నందిగం స్వామి, కొండేటి కనకారావు, దేవస్థానం కమిటీ సభ్యుడు చోడగిరి బిక్షాలు, అడుసుమిల్లి విజయలక్ష్మి, అప్పనవీడు ఎంపీటీసీ 2 బుద్దే రామసీత సీనియర్ జర్నలిస్టు తాడి రంగరావు, మండలపు సులోచన, అడుసుమిల్లి రాము, అడుసుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుండుగొలను వంతెన పునర్నిర్మాణానికి శ్రీకారం

దెందులూరు, భీమడోలు : మూడు మండలాలకు ముఖద్వారంగా ఉన్న పురాతన గుండుగొలను వంతెన పునర్నిర్మాణానికి తొలి అడుగు పడింది. దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు కృషితో నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం జీఆర్ ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థ కూలిపోయిన వంతెన వద్ద లెవలింగ్ కొలతలు వేశారు. కాలువ కట్టిన తరువాత పూర్తి స్థాయిలో కొలతలు వేసి వంతెనను పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. త్వరలోనే మూడు మండలాల ప్రజలు ఎదురుచూస్తున్న వంతెన పునర్నిర్మాణ పనులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

కామవరపుకోట : కామవరపుకోట వై కాలనీలో ఉండే కొప్పుశెట్టి సత్యవతికి చెందిన తాటాకిల్లు శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలతోపాటు సామాగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబానికి స్థానిక సొసైటీ ఛైర్‌పర్సన్ సాయిని కనకరాజు రూ.5 వేలు ఆర్థిక సహాయంతోపాటు 25 కేజీల బియ్యం, గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండ అందజేశారు. కామవరపుకోట సోషల్ వర్కర్స్ టీం తరఫున తక్షణ సహాయం కింద బియ్యం, కూరగాయలు, సరుకులు, చీరలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మహమ్మద్ కన్నా, పోలిమెట్ల ప్రశాంత్, గంటా భాస్కరరావు, కొవ్వూరు భాగ్యరాజ్, గరగా నరసింహారావు, సుబ్బు, సోషల్ వర్కర్స్ వీరమల్ల మధు, షేక్ ఇబ్రహీం, నిజపరపు దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.